అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి






ప్రజాజ్యోతి
ఖమ్మం
శుక్రవారం 15-3-2024 పేజీలు : 6

# విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి

- క్రమశిక్షణకు మారుపేరు కూసుమంచి ఉన్నత పాఠశాల - ఖమ్మంజిల్లా డీఈవో సోమశేఖర శర్మ






**కూసుమంచి మార్చి14 ప్రజా జ్యోతి**
విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని డీఈవో సోమ శేఖర శర్మ అన్నారు. గురువారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు కూసుమంచి ఉన్నత పాఠశాల అన్నారు. ఇక్కడి పిల్లల క్రమశిక్షణను చూస్తే ముచ్చటేస్తుందన్నారు. కార్పొరేట్ కు దీటుగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , సిబ్బంది కమిట్ మెంట్ తో పనిచేస్తున్నారని ప్రశంసించారు. తల్లిదండ్రులు విద్యార్థులను నిత్యం పాఠశాలకు పంపే విధంగా చూడాలన్నారు. పాఠశాలకు ప్రతిరోజు వస్తే చదవు అదే వస్తుందన్నారు. పాశ్చాత్య ధోరణలకు అలవాటు పడవద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. పదో తరగతి విద్యార్థులను చివరి పరీక్ష వరకూ పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ఏఏ కోర్సులు తీసుకోవాలో కెరీర్ గైడెన్స్ ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు సూచనలు అందిస్తారని వాటి ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంజినీరింగ్, డాక్టర్ కోర్సులే కాదు భవిష్యత్ ఉన్న కోర్సులు చాలా ఉన్నాయన్నారు. ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు ఎండకాలంలో బేసిక్స్ నేర్పేందుకు బ్రిడ్జి కోర్సు పెట్టే ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే 15 రోజుల ముందే 9 వ తరగతి విద్యార్థులకు పదో తరగతి ప్రారంభిస్తామన్నారు. దీనికి తల్లిదండ్రుల సహకరించాలన్నారు. 6,7,8 తరగతుల వారికి సాయంత్రం పూట చదవడం, రాయడం నేర్పిస్తామన్నారు. ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, రెండు జతల యూనిఫాం ఇస్తుందన్నారు. దాతలు సహకరించాలని కోరారు. వచ్చే విద్యా సంవతర్సం రెండు సార్లు వార్షికోత్సవం నిర్వహించాలనుకుంటున్నామని తెలిపారు.

మిగతా 2లో...

## మత్స్య పరిశోధన కేంద్రాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోండి



**కూసుమంచి మార్చి14 ప్రజా జ్యోతి**
మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న ఆక్వాకల్చర్ ఉత్పత్తి వ్యవస్థలలో అధునాతన సాంకేతికతలు అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. గురువారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి వి. రజని అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఆర్.డి, ఫిషరీస్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ గారు మాట్లాడుతూ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని మన రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మత్స్య ఉత్పత్తిని భవిష్యత్తులో రెట్టింపు చేసే దిశగా సహాయ సహకారాలు అందించగలరని తెలిపారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త,హెడ్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన మత్స్య రైతులకు స్వాగతం పలుకుతూ

మిగతా 2లో...

## రైతాంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు

వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించాలి

మిగతా 5లో...

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం ఎస్.కెఎం.ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మదగ్ధం



# కీర్తిశేషులు కామ్రేడ్ ధోనేపల్లి వెంకన్న ఆశయాలను సాధిద్దాం




**తిరుమలాయపాలెం, మార్చి 14, ప్రజాజ్యోతి :** కామ్రేడ్ ధోనిపల్లి వెంకన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు తెలిపారు కీర్తిశేషులు కామ్రేడ్ దోనెపల్లి వెంకన్న రెండవ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ దోనేపల్లి వెంకన్న రెండవ వర్ధంతి సభ గురువారం జూపెడ గ్రామంలో జరిగింది ముందుగా ఆయన స్థూపానికి ఎర్ర శ్రీనివాసరావు పూలమాలేసి నివాళులు అర్పించారు అనంతరం సభ జరిగింది ఈ సందర్భంగా సభలో ఎర్ర శ్రీనివాసరావు, కొమ్ము శ్రీను మాట్లాడుతూ వెంకన్న చిన్నతనము నుంచి తను చనిపోయేంతవరకు ఎత్తిన ఎర్రజెండా దించకుండా ప్రజా ఉద్యమంలో పని చేశారని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ మండల నాయకుడిగా అనేక పోరాటాలలో పాల్గొని పార్టీ విస్తరణకు కృషి చేశారని ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవటం కోసం కార్యకర్తలను కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్, వర్షపొంగు వీరన్న, కోట ఉపేందర్ రెడ్డి, గుండుమల్ల ఉపేందర్, సిద్దుల వెంకన్న, కృష్ణారెడ్డి, అల్లి యశోద, చైతన్య, నాగమణి, దోనపెల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పరిశోధన కేంద్రాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోండి



**కూసుమంచి మార్చి14 ప్రజా జ్యోతి**
మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న ఆక్వాకల్చర్ ఉత్పత్తి వ్యవస్థలలో అధునాతన సాంకేతికతలు అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. గురువారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి వి. రజని అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఆర్.డి, ఫిషరీస్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ గారు మాట్లాడుతూ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని మన రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మత్స్య ఉత్పత్తిని భవిష్యత్తులో రెట్టింపు చేసే దిశగా సహాయ సహకారాలు అందించగలరని తెలిపారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన మత్స్య రైతులకు స్వాగతం పలుకుతూ ఒక మత్స్య రైతు చేపల పెంపకంలో చెరువు తయారీ దగ్గర నుంచి చేపల మార్కెటింగ్ వరకు చేపల పెంపకంలో పాటించవలసిన మెరుగైన యాజమాన్య పద్ధతుల గురించి మరియు అధునాతన సాంకేతిక పద్ధతులైన పంజరాలలో చేపల పెంపకం, దడీలలో చేపల పెంపకం, బయాఫ్లాక్ మరియు రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ ల గురించి మా శాస్త్రవేత్తలు క్లుప్తంగా వివరిస్తారని తెలుపుతూ, మన తెలంగాణ మత్స్యకారులు ఇక్కడ నేర్పే ప్రతి అంశాన్ని ఆచరణలో పెట్టి మంచి విజయాలు సాధించాలని కోరారు. శ్రీ బి. లవ కుమార్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (రిటైర్డ్) కెవికె గడ్డిపల్లి మాట్లాడుతూ ప్రస్తుతం మరియు భవిష్యత్తులో ఆక్వా కల్చర్ ఉత్పత్తి వ్యవస్థలలో అధునాతన సాంకేతికతల యొక్క లాభనష్టాలు మరియు ప్రాముఖ్యతల గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు.శ్రీ బి.రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రపంచ, దేశ రాష్ట్రవ్యాప్తంగా చేపల పెంపకం యొక్క స్థితిగతుల గురించి చేపల పెంపకం యొక్క ఆవశ్యకతలను గురించి సవివరంగా తెలంగాణ మత్స రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం , కామారెడ్డి, రంగారెడ్డి నల్గొండ సూర్యపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి మత్స్యకారులు సుమారు 25 మంది పాల్గొన్నారు.

# ప్రపంచ పీడిత ప్రజల విముక్తి సిద్దాంత కర్త కార్ల్ మార్క్స్



**కూసుమంచి మార్చి14 ప్రజా జ్యోతి**
భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న మాట్లాడుతూ అసమాన,మేదో సంపన్నుడు కార్ల్ మార్క్స్ మార్చ్ 14. 1883 న అస్తమించాడు మార్క్స్ శ్రమకు తగ్గ ఫలితం చెల్లించకుండానే అదనపు విలువలను కొల్లగొట్టడం ద్వారా పెట్టుబడి ఎలా లాభపడుతుందో కారల్ మార్క్ బట్టబయలు చేశారనీ, వర్గ పోరాట సిద్ధాంతాన్ని స్వీకరించి కార్మిక వర్గం సోషలిజాన్ని సాధించుకోడానికి నిర్వహించాల్సిన చారిత్రక పాత్రను కారల్మార్క్స్ వివరించి రాని కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా కూసుమంచి న్యూడెమోక్రసీ కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టు యూ కార్మిక నాయకుడు ఐ వెంకన్న మాట్లాడుతూ ప్రపంచంలో ఉధ్భవించిన గొప్ప ఆలోచనా పరులలో ప్రముఖులుగా కార్ల్ మార్క్స్ ని నేటికీ పరితపిస్తూనే ఉన్నారనీ, మార్క్స్ రచనలు ఆయన కాలానికే పరిమితమైనవి కాదనీ, ఇప్పటికీ అవి గొప్ప ఆసక్తిని, చర్చను లేవనెత్తేవిగా ఉన్నాయి. 2008 లో బ్యాంక్లు, స్టాక్మార్కెట్లు ప్రపంచ వ్యాపితంగా కుప్పకూలిపోయి, ప్రపంచ ఆర్థిక సంక్షోభం తలెత్తిన సందర్భంలో రుజువైంది. మార్క్సిస్టు సిద్ధాంత వ్యతిరేకులు కూడా పెట్టుబడి గ్రంధాన్ని చదివి సంక్షోభ కారణాలను నాడు అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడిదారి విధానం నిరంతరం అస్థిరతను ఎదుర్కొంటుందని మార్క్స్ చేసిన సూత్రీకరణ రుజువు చేయబడింది. మార్క్సిజానికి కాలం చెల్లిందని, వర్గ పోరాటాల శకం ముగిసిందనే వారికి ప్రపంచంలో సంభవిస్తున్న అనేక పరిణామాలు చేదు నిజాలు తెలియజేస్తున్నాయి. ప్రపంచంలో అణిచివేయబడుతున్న వర్గాలకు మార్క్సిజం ఒక విజ్ఞాన శాస్త్రం. అది ఆర్థికంగా సామాజికంగా అణిచివేతకు, దోపిడికీ గురిచేయబడుతున్న సమూహాల కార్యచరణకు మార్గదర్శి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారీ వ్యవస్థాయాలా దోసుకుంటుందో కార్మిక శ్రమ ని అదనపు విలువల గా శ్రమ దోపిడీ పెట్టుబడిదారులు ఎట్ల కొల్లగొడుతున్నారు పెట్టుబడి ఆర్థిక శాస్త్రంలో కార్మిక వర్గానికి కండ్లకు కట్టినట్టుగా ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహామేదో శక్తి కలిగిన కార్ల్ మార్క్స్ రాసిన గ్రంథాలు ప్రపంచ మానవాళికే దిక్సూచి ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలే డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు బుర్ర సైదులు, వీర నాగులు, ఇఫ్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కే సుభాన్, భవన కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శి గుగులోత్ పటేల్ గౌని నాగేశ్వరరావు, జాన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## మధిర సాగర్ కాలువను 2వ జోన్ గా మార్చినందుకు హర్ష వ్యక్తం చేసిన బండారు

**ఎర్రుపాలెం, మార్చి 14, ప్రజాజ్యోతి:**



మండలం లో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ(సాగర్ ఆయకట్టు ప్రాంతం) మూడవ జోన్ నుండి రెండో జోనుగా మార్చినట్లు ప్రకటించడం సంతోషకరం అని బండారు నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటనలో నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద 3వ జోన్ గా ఉన్న మధిర ప్రాంతాన్ని 2వ జోనుగా మార్చడంతో ఎన్నో ఏళ్లుగా సాగునీటికి ఇబ్బంది పడుతున్న రైతన్నలకు వరంగా మారిందని ముఖ్యంగా మండలం లో ఉన్న అత్యంత ప్రధానమైన కట్లేరు ప్రాజెక్ట్ ఆయకట్టు, జమలాపురం మేజర్ కింద ఉన్న రైతులకు సాగునీటి కష్టాలు తీరి వారికి వరంగా మారిందని హర్షం వ్యక్తం చేస్తూ ఎర్రుపాలెం మండల రైతాంగం తరుపున మల్లు భట్టి విక్రమార్కకు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 108 పైలెట్ నరేష్ ను ప్రశంసాపత్రం



**కూసుమంచి మార్చి14 ప్రజా జ్యోతి**
భద్రాద్రి కొత్తగూడెంలో 108 అంబులెన్స్ పైలట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కూసుమంచి 108 అంబులెన్స్ పైలట్ నరేష్ ప్రశంస పత్రం అందుకున్నాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 108 అంబులెన్స్ లో పైలట్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందకి గురువారం కొత్తగూడెంలో నూతన మేలుకోవుల పట్ల శిక్షణనిర్వహించారు. ఈకార్యక్రమంలో సుమారు 40 మంది అంబులెన్స్ పైలట్లు పాల్గొనగా నిబద్ధతతో శిక్షణా తరగతుల్లో పాల్గొని, అధికారుల మన్ననలు పొందిన కుసుమంచి 108 అంబులెన్స్ పైలట్ నరేష్ సంస్థ ఉమ్మడి జిల్లా మేనేజర్ భూమ నాగేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ సరైన సమయంలో ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు సాయి కిరణ్, పాల్గొన్నారు

## మోటారు దొంగలించిన దుండగులు

కల్లూరు మార్చి 14 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గోకవరం రెవెన్యూలో గల లింగయ్య కుంట చెరువు వద్ద బొబ్బిలి హనుమంతరావు తండ్రి నాగేశ్వరరావు యొక్క వరి పొలంలో సాగునీటి కోసం అమర్చిన సిఆర్ఐ కంపెనీకి చెందిన 5 హెచ్ పి సామర్థ్యం గల కరెంటు మోటార్ ను గుర్తుతెలియని దొంగలు 10-03- 2024న రాత్రి సమయంలో దొంగిలించారని, మోటార్ విలువ సుమారు 25 వేల రూపాయలు ఉంటుందని రైతు ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనది ఎస్ఐ షాకీర్ తెలియజేశారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో (మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని సాధించాలన్నారు. ఎంఈవో బీవీ రామాచారి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులను సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలని సంపూర్ణ ఆహారం అందించాలని సూచించారు. మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ విద్యార్థుల స్నాక్స్ కోసం రూ. 5వేలు , వస్త్ర వ్యాపారి గంగాధర్ రూ. 3వేలు అందించారు. జేవీఆర్ కళాశాల వారు అందించిన పరీక్షల సామగ్రిని విద్యార్థులకు డీఈవో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో డీఈవో మొక్కలు నాటారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలుగించాయి. ఈ కార్యక్రమంలో ఈశ్వర మాధారం హెచ్ఎం వెంకటరెడ్డి, జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, ఎస్ఎంసీ మాజీ చైర్ పర్సన్ మైమునా, రెడ్యా నాయక్, నేస్తం ఫౌండేషన్ నాగార్జున ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మేడేపల్లిలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

**ముదిగొండ మార్చి 14(ప్రజా జ్యోతి)**
మండలపరిధిలో మేడేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావుతోపాటు,గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్ భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీకి రాజీనామా చేసినట్లు గురువారం వారు తెలిపారు.ఈమేరకు రాజీనామా లేఖను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుకు పంపినట్లు వారు పేర్కొన్నారు.వెంకటేశ్వరరావు,రమేష్ రాజీనామాతో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది.రానున్న రోజుల్లో తన అనుచరవర్గంతో సామినేని బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు యోచిస్తున్నట్లు తెలిసింది.వీరి బాటలో గ్రామంలో మరికొందరు బిఆర్ఎస్ పార్టీ వారు ఉన్నట్లు తెలిసింది.

# సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాజ్యోతి -ఏన్కూర్**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణాలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. టి ఎల్ పేట, బిఆర్ పురం,కోదండరాంపురం తండా లో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.గ్రామాల సమగ్రాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు విద్య వైద్యం త్రాగునీరు సాగునీరు తదితర రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు,ఎండిఓ రమేష్, ఎంపీఓ జీబి సత్యనారాయణ, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, దొబ్బల సౌజన్య,ప్రభావతి రెడ్డి, కరణం ప్రసాద్, ఆనంద ప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.

# అందరి నోట అదే మాట

**ఖమ్మం పార్లమెంట్ ఎంపీగా అమ్మకు అవకాశం రావాలని**

**అమ్మకే సీటు రావాలంటూ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు**

**బోనకల్,మార్చి 14, ప్రజాజ్యోతి:**



అమ్మ ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినీ విక్రమార్కకే ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా సీట్ రావాలని ఆశిస్తూ మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో గురువారం మహిళ అభిమానులు ఉమా, స్వప్న, మల్లీశ్వరి లు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అమ్మా అని పిలిస్తే నేనున్నానంటూ అనునిత్యం పేద ప్రజల పక్షాన, ముఖ్యంగా మహిళ లకు అండగా నిలుస్తూ వారికి ఏ కష్టం వచ్చినా చేదోడువాదోడుగా ఉంటూ అమ్మ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పదేళ్లపాటు పార్టీ అధికారంలో లేకపోయినా నమ్మిన కార్యకర్తల కోసం అహర్నిశలు అందుబాటులో ఉంటూ మధిర నియోజక వర్గం తో పాటు ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.జిల్లాలో ప్రతి కాంగ్రెస్స్ కార్యకర్తతో ఆమెకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలిసిన వ్యక్తిగా,జిల్లాకి ఏం కావాలో సాధించగల నైపుణ్యం అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లూ నందిని విక్రమార్కకి ఉందనీ అలాంటి అమ్మకి అధిష్టానం సీటు కేటాయించి ఖమ్మం జిల్లాని ప్రగతి పథంలో నడిపేందుకు అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

# నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి




ఖమ్మం ప్రతినిధి మార్చి 14 ప్రజా జ్యోతి
అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్. కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు. గ్రామంలో 2, 3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌళిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు.యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి, జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డిఎంఎఫ్టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌళిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎంబుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్,ఏ.డి. మైన్స్ సంజయ్ కుమార్, పి.ఆర్. ఇ.ఇ. వెంకటరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుదాం.. విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడుకుందాం

**స్వచ్ఛంద శ్రమదానం చేసిన తిమ్మిడి హనుమంతరావు**



**తిరుమలాయపాలెం, మార్చి 14, ప్రజాజ్యోతి :** బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు సక్రమంగా లేక దుర్వాసన తోటి అనారోగ్యాల బారిన పడుతూ ఎంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈరోజు బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో తెల్లవారుజామున 6:30 గంటల నుండి 8:30 గంటల వరకు శ్రమదాన చేయడం జరిగినది.ద

ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి మరుగుదొడ్లు కట్టించిన దాంట్లో నీళ్లు లేక సరైనటువంటి సౌకర్యాలు లేక విద్యార్థులు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్న పరిస్థితిని గమనించిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తిమ్మి డి హనుమంతరావు, సిపిఎం బచ్చోడు గ్రామ కార్యదర్శి మాజీ వార్డు మెంబర్ గుండమాల ఉపేందర్, హేమలతలు కలసి గురువారం బచ్చోడు పాఠశాలలో మరుగుదొడ్లను ఫినాయిల్ తోటి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేసి శ్రమదానం చేసినారు. బచ్చోడు గ్రామంలోని యువతి యువకులు మనం చదువుకునే స్కూళ్లపై మన విద్యార్థులపై శ్రద్ధ తోటి స్వచ్ఛందంగా శ్రమదానం చేయాలని కోరుతున్నాం. చుట్టూ ఉన్న ఇండ్ల లోకి దుర్వాసన తో వాళ్లు జీవనం గడుపుతున్నారని పేరెంట్స్ ఆరోపించారు అలాంటి జరగకుండా జిల్లా కలెక్టర్, మండల ఎంఈఓ, విద్యా కమిటీ చైర్మన్, గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయురాలు ప్రతి రోజు నీళ్లు వచ్చే విధంగా ఏర్పాట్లు చేసి శుభ్రత పాటించాలని. మరుగుదొడ్లకు డోర్లు రిపేర్ చేయాలని. వాటర్ ట్యాంకులలో నీళ్లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని. బచ్చోడు ప్రాథమిక పాఠశాలకు అటెండర్ ను కూడా ఏర్పాటు చేయాలని తిమ్మిడి హనుమంతరావు ప్రభుత్వ అధికారులను కోరారు.

# గుండెపోటుతో మాల మహానాడు సభ్యులు దామల్ల యాకోబు మరణం

**కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపిన చావా శివరామకృష్ణ**



**తిరుమలాయపాలెం, మార్చి 14, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని కొక్కిరేణీ గ్రామానికి చెందిన దామల్ల యాకోబు గుండెపోటు వచ్చి మృతి చెందడంతో గుండెపోటు తో చనిపోయిన దామల్ల. యాకోబు కుటుంబాన్ని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ దామల్ల యాకోబు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు వారితో పాటు స్థానిక ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, కొక్కిరేణి మాజీ ఉప సర్పంచ్ సిరి గద్దె ఉపేందర్, మండల కో అప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దిన్, మొహమ్మద్ రఫియుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన ఏలూరు

## శ్రీనివాసరావును సన్మానించిన టీజీఓ నాయకులు



**ఖమ్మం మార్చి 14 ప్రజాజ్యోతి**
ఈ రోజున తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా %×ణూజ% ఖమ్మం నందు ఉదయం 10 గంటలకు జాయిన్ అవ్వడం జరిగింది. డిస్ట్రిక్ట్ కలెక్టర్ శ్రీ గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. తదనంతరం ఎస్సీ కార్పొరేషన్ ఈడి గా ఉద్యోగంలో తనని ఎక్కడ నుండి అయితే పంపించారో అక్కడే అదే చోట ఈరోజున జాయిన్ అయ్యి అదే సీట్లో కూర్చున్నా ఆ సందర్భంగా ఖమ్మం జిల్లా టీజీవో%ు+ూ% జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వల్లోజీ శ్రీనివాసరావు ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంటపల్లి సత్యనారాయణ ప్రసన్న కుమార్ మెడికల్ డిపార్ట్మెంట్ %ూూ% శ్రీనివాసరావు కృష్ణకుమారి విజయ్ కుమార్ సాగర్ శారద గోపి బట్టు వెంకన్న సాయికు మార్ తదితర గెజిటెడ్ అధికారులందరూ పాల్గొని శ్రీ ఏలూరి శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టిఎన్ న్యూస్ జిల్లా నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు పొట్టపింజర రామయ్య బాలకృష్ణ దుర్గాప్రసాద్ ఆయుష్ డిపార్ట్మెంట్ రాష్ట్ర బాధ్యులు ప్రకాష్ రవిచంద్ర తాళ్లూరి శ్రీకాంత్ కోణార్ జయపాల్ రుక్మారావు చంద్రశేఖర్ శ్రీధర్ సింగ్ వినయ్ కుమార్ ప్రసన్న కుమార్ ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది హనుమంతరావు తదితరులు ఐసిడిఎస్ ఉద్యోగిని ఉద్యోగులు ఐకెపి ఉద్యోగిని ఉద్యోగులు జిల్లా పరిషత్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ రాజేష్ మీరా సాహెబ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు ఔట్సోర్సింగ్ సంఘ నాయకులు వినోద్ శేషు సంఘ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వైశ్య కార్పొరేషన్ ఇచ్చినందుకు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కల్లూరు మార్చి 14(ప్రజా జ్యోతి) :** పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం ఆర్యవైశ్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పసుమర్తి చందర్రావు ఆర్యవైశ్య మండల కమిటీ అధ్యక్షులు,అనుమోలు శ్రీనివాసరావు,పట్టణ కమిటీ అధ్యక్షులు చలవవాది నగేష్, సమక్షంలో ఆర్యవైశ్య పట్టణ పెద్దలందరితో కలిసి పాలాభిషేకం నిర్వహించి సంతోషం వ్యక్తం చేశారు. వైశ్యుల్లో కూడా పేదవారు ఉంటారని గమనించి వారికి కూడా న్యాయం చేయాలని సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కళ్యాణ మండపం అధ్యక్షులు సంక సీతారాంబాబు,చారుగుండ్ల



అచ్యుతరావు,కొప్పురావూరి అంజయ్య,పసుమర్తి రాంబాబు, హనుమంతరావు, గుర్రం పూర్ణయ్య,గంధం భాస్కరరావు, దోసపాటి కృష్ణార్జునరావు,గుర్రం శ్రీనివాసరావు,ఆర్యవైశ్య సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ అంగనవాడి టీచర్‌గా అరుణకుమారి



**ప్రజాజ్యోతి - ఏన్కూర్ :** ఏన్కూర్ అంగనవాడి కేంద్రం 4 లో అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న అరుణకుమారి రాష్ట్రస్థాయి ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ఎంపికయ్యారు. అరుణకుమారి గత 30 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ బీఎల్ఓ గా డ్యూటీ చేస్తూ, ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అరుణ కుమారిని ఎంపిక చేశారు.రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ కమిషనర్ నిర్మల కాంతి వెస్లీ చేతుల మీదుగా అరుణకుమారి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమాలలో కామేపల్లి ప్రాజెక్టు సి డి పి ఓ దయామణి పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకం



**కల్లూరు మార్చి 14(ప్రజా జ్యోతి):** జడ్పీహెచ్ఎస్ చంద్రుపట్ల నందు గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్ష నందు ఉత్తీర్ణులైన 9వ తరగతి విద్యార్థులు ఆర్. లక్ష్మీ సాత్విక,ఎం.నీలేష్ నాయక్ లకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు చొప్పున మొత్తం పదివేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి గా తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాధిక్ ఆలీ అందజేశారు.వారికి విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అశోక్ దీక్షకు సంఘీభావం

### అశోక్ సర్ దీక్షకు సంగీభావం ప్రకటించిన నిరుద్యోగులు



**ఖమ్మం మార్చ్ 14 ప్రజా జ్యోతి :**గత నాలుగు రోజులుగా నిరుద్యోగుల సమస్యల పై ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న అశోక్ సర్ కు మద్దతు గా ఖమ్మం ప్రధాన లైబ్రరీ లో నిరుద్యోగులు సంగీ భావం తెలపడం జరిగింది. అశోక్ సర్ న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని గురుకుల రిక్రూట్మెంట్ లో **DL JL PGT TGT** అవరోహణ క్రమాన్ని పాటించక పోవడం వల్ల.గురుకుల బోర్డ్ కామన్ పేపర్ ల తో ఎగ్జామ్ నిర్వహించడం వల్ల 3000మంది గురుకుల అభ్యర్ధులు నష్టపోయారని. గురుకుల నియామకాలు చాల అనుమానాల కు తవిస్తున్నయని వాటన్నింటినీ నివృత్తి చేయాలని.ప్రభుత్వం గ్రూప్ 2.3 కి సంబందించిన పోస్ట్ లే ను వెంటనే పెంచాలని. మెగా డియస్సీ కంటే ముందు టెట్ నిర్వహించి డీఎస్సీ పోస్ట్ లను పెంచాలని. ఒక ప్రణాళిక బద్ద జాబ్ కేలండర్ ఇచి నిరోద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయాలని అశోక్ సర్ అన్ని డిమాండ్ లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. గురుకుల అభ్యర్ధులు పోరల్ల నాగరాజు. కోటేశ్వరరావు .జయరాజు సూర్య కల షేక్ అష అశోక్ ఇంకా లైబ్రరీ లో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆర్యవైశ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం

### ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు





**బోనకల్, మార్చి 14, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా ఆర్యవైశ్యులను కార్పొరేషన్ గా ప్రకటించటంపై హర్షణీయమని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మండల ఆర్యవైశ్య సంఘం తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వారికి ఆర్ధికంగా లబ్ధి చేకూరుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే ఆర్యవైశ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఆర్యవైశ్యులను పట్టించుకున్న దాఖలాలు లేవని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు నెలల్లోనే ఆర్యవైశ్యులను గుర్తించడంపై ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, గుర్రం పూర్ణచంద్రరావు, పి గోపి, తెల్లాకుల శ్రీనివాసరావు, విశాలాక్షి బాబు, వి సీతారాములు, కే శ్రీను, సిహెచ్ సాయి బాబా, రంగా జనార్ధన్, ఎం రవి, చెన్నా సుధీర్,చెన్నా భాను,బచ్చు వెంకటేశ్వర్లు,ఏ చింటూ, అనుమోలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో వీడ్కోలు కార్యక్రమాలు



**ప్రజాజ్యోతి - ఏన్కూర్ :**
ఏనుకూరులోని బాలికోన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగావిద్యార్థులు ఆటపాటలు, డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు వక్తలు కోరారు. ఆనందోత్సహాల మధ్య వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ బాదావత్ రవి, హెచ్ఎం లు కే పాండురంగయ్య, సైదయ్య,ఉపాధ్యాయులు చంద్రిక, సుభాషిని, సత్యవతి, నిర్మల, లతా, అన్నపూర్ణ, అనిత,రాఘవరావు,శ్రీధర్ ,కస్తూరి,సుజాత,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## రైలు బండి కింద పడి యువకుడి ఆత్మహత్య

ఎర్రుపాలెం, మార్చి14, ప్రజాజ్యోతి:



మండలం పరిధిలోని పెద్ద గోపవరం గ్రామానికి చెందిన మంద కరుణాకర్ కుమారుడు మంద రాజు వయసు 17 సంవత్సరాలు గుర్తుతెలియని రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సబ్ ఇన్స్పెక్టర్ ఖమ్మం జి ఆర్ పి సబ్ ఇన్స్పెక్టర్ పి భాస్కరరావు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 07.00 గంటలకు ముందు తొండ్లగోపవరం రైల్వే స్టేషన్ ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ల మధ్యన పెగళ్ళపాడు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో గల రైలు పట్టాల పై 543/1-3 ఎగువకు వెళ్ళు ఏదో గుర్తుతెలియను రైలు బండి కింద పడి ఎర్రిపాలెం మండలం పెద్దగోపవరం గ్రామానికి చెందిన మంద రాజు తండ్రి మంద కరుణాకర్ యువకుడు తనకు ఉన్న వ్యక్తిగత కారణాలు వల్ల ఆత్మహత్య చేసుకొని మరణించాడు అని తెలిపారు. ఈ కేసు ను నమోదు చేసుకొని, మధిర జి ఆర్ పి ఇన్చార్జి ఎస్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు బరువుల మిషన్లు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 14 ప్రజాజ్యోతి



సారధి నగర్ జూబ్లీపుర 48వ డివిజన్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శ్రీ రామ మందిరం దగ్గర అంగన్వాడి కేంద్రాలకు డిజిటల్ మిషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షులు బోజడ్ల సత్యనారా యణ, డివిజన్ ఇంచార్జ్ తవిడ బోయిన రవీంద్ర, మహిళా అధ్యక్షులు సింగారం యకలక్ష్మి , మాజీ కౌన్సిలర్ సింగం అంజ య్య తదిత రుల ఆధ్వర్యంలో డిజిటల్ వేయింగ్ మిషన్ పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిడిఓ హరిత , సూపర్వైజర్ , హెడ్ మాస్టర్ నీరజ పాల్గొన్నారు . ఈ వేయింగ్ మిషన్ లకు సహకరించిన దాతలు పండ్ల ఉదయభాస్కర్ పద్మా మరియు 48వ డివిజన్ బూతు బాధ్యులు పాల్గొని జయప్రదం చేసినారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయములో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్ పై అవగాహన

ఖమ్మం ఎడ్యుకేషన్ మార్చి 14 ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డీఎస్సీ , టిఆర్టి ఆశావహుల్లకు టెస్టులు నిర్వహించి టాప్ వచ్చిన అభ్యర్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడం జరిగింది . సిలబస్ ఆధారిత పుస్తకాలను ముద్రించి అభ్యర్థులకు ఖమ్మం లోనే తిరుమల మరియు ఇతర బుక్స్టాల్ నందు అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు . పోటీపరీక్షలలో ప్రత్యేకంగా 2006 నుండి ఇప్పటి వరకు చాలా మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారని అన్నారు . 3%తీన్ శీ శ్రేష్ఠ%- లెవెల్ 9%ష్ఠ ఒ1%ష్ఠ% - స్కూల్ బుక్స్ ఆధారంగా రూపొం దించడం జరిగిందని ,04-03-2024 తేదీన ప్రకటించిన సిలబస్ ప్రకారంగా రూపొందించిన ఏకైక పుస్తకామని అన్నారు . కాంపిటీషన్ ఎగ్జామ్స్ కావల్సిన మెలకువలు ఈజీ మెథడు పోటీ పరీక్షల్లో మరింత అవగాహన కల్పించారు . ప్రతి అభ్యర్థి అను పబ్లికేషన్స్ వారి ఆఫర్లు ఇస్తున్న ఈ పుస్తకాలను కొని ఎగ్జామ్ కి ప్రిపేర్ కావాల్సిందిగా డైరెక్టర్ మరియు ఎస్ జి టి అండ్ ఎస్ ఏ టాపర్ శివయ్య పొన్నగంటి కోరారు . ఈ ప్రోగ్రాంను లైబ్రరీ నాగన్న ఆధ్వర్యంలో జయప్రదం చేశారు.



# రైతాంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు

### వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించాలి

### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుబాగం : ఎస్.కెఎం.ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మదగ్ధం

ఖమ్మం 14 మార్చి ప్రజాజ్యోతి

రైతాంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదని గతంలో ఈ విషయం పలుమార్లు రుజువైందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పోరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం జేబుసంస్థగా మారిందన్నారు. సంయుక్త కిసాన్మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం పాతబస్టాండ్ సెంటర్లో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళనలు నిర్వహించారు. ఆందోళననుద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ గత మూడేళ్ళుగా మద్దతు ధర కోసం రైతాంగం పోరాడుతుంటే మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోగా రైతులపై తూటాలను గురిపెడుతుందన్నారు. అనేక మంది రైతులు పోరాటంలో ప్రాణాలను కోల్పోయారని ఆయన ప్రభుత్వం రైతులపట్ల కక్ష్యపూరిత వైకరి ప్రదర్శిస్తుంది తప్ప సానుకూల ఆలోచన చేయడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే విధంగా మూడు నూతన సాగుచట్టాలను తీసుకొచ్చిందని రైతాంగ పోరడం వలన తాత్కాలికంగా నిలుపుదల చేసిన మరోసారి అములుకు కేంద్రప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా, అరెస్టులు చేసినా, తూటాలను పేల్చినా సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని హేమంతరావు స్పష్టంచేశారు. వ్యవసాయ రంగం ప్రభుత్వం ప్రోత్సాహం లేక మరింత సంక్షోభం లోకి కూరక పోతుందన్నారు. కార్పోరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయల రాయితీలిచ్చే బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించమంటే మీనమేషాలెకిస్తుందన్నారు. ఇప్పటికే లక్షలాది కుటుంబాలు వ్యవసాయం నుంచి వెనుదిరిగాయని, చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి పట్టణాలలో దినసరి కార్మికులుగా జీవిస్తున్నారని హేమంతరావు తెలిపారు. వ్యవసాయం రంగంపై ఇప్పటికీ 65 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో రైతాంగ పోరాటాలు మరింత ఉధృతమవుతాయని హేమంతరావు తెలిపారు. సి.పి.ఎం. రాష్ట్ర నాయకులుపొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులను కేంద్రప్రభుత్వం దోషులుగా పరిగణిస్తున్నదని ఆరోపించారు. దేశానికి వెన్నెముకైన రైతులు ఇబ్బందులు పెడుతున్న బీజేపీ సర్కార్కు రానున్న ఎన్నికల్లో



పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. కార్పోరేట్ సంస్థలకు, బడా వ్యాపార వేత్తలకు కోట్ల రూపాయల అప్పులను రద్దుచేసిన బీజేపీ రైతుల విషయంలో మాత్రం శత్రుదోరణి అవలంభిస్తున్నదన్నారు. ఉద్యమాన్ని విస్తరించి బహుముఖ పోరాటాలద్వారా ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఆయన పిలుపు నిచ్చారు.సి.పి.ఎంఎల్. మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోదీ కార్పోరేట్ల చుట్టంగా రైతు వ్యతిరేకిగా పనిచేస్తున్నారన్నారు. వేలాది మంది రైతులు మూడు సంవత్సరాలుగా ఆందోళన చేస్తుంటే సమస్య పరిష్కారానికి కనీస ఆలోచన చేయక పోవడం శోచనీయమన్నారు. గిట్టుబాటు ధరలేక రైతులు అప్పులపాలవుతున్నారని మద్దతు ధరప్రకటిస్తే రైతులకు కొంత స్వాంతన చేకూరుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇదే రీతిన వ్యవహరిస్తే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.ఈకార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్, అడసా రామకోటయ్య, మిడికంటి వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, రైతుకూలీ సంఘం నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, మాస్ లైన్ నాయకులు ఆవుల అశోక్, సిపి.ఐ నాయకులు జమ్ముల జితేందర్రెడ్డి, శింగునర్సింహారావు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సి.హెచ్. సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, రాజేందర్,ప్రకాష్, వివిధపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన సన్ రైజ్ అభ్యుదయ సేవాసమితి




బోనకల్, మార్చి 14,ప్రజాజ్యోతి:సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాలతి దాస్ మాట్లాడుతూ విద్యార్థి జీవితం లో పదవ తరగతి ఒక మైలు రాయి వంటిదన్నారు. ఆ మైలురాయి దాటితే నాలుగు రోడ్ల కూడలిలా రకరకాల అవకాశాలు కనిపిస్తాయని వాటిలోని అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు సంస్థ తరుపున పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సంస్థ చేపడుతున్న కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు చదువుకుని సిద్ధంగా ఉండాలన్నారు.పరీక్ష సామాగ్రిని అందించిన సన్ రైజ్ సంస్థకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ముదిగొండ మార్చి 14(ప్రజా జ్యోతి)

మండల కేంద్రమైన ముదిగొండ జాతీయ రహదారి (బైపాస్ రోడ్డు) సమీపాన తమిళనాడు రాష్ట్రానికి చెందిన మహమ్మద్ సలీం(40) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో గురువారం మృతి చెందాడు.సంఘటన స్థలాన్ని ఎస్సై గజ్జెల నరేష్ సందర్శించి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

కాగా మృతుడు సలీం తమిళనాడు రాష్ట్రం నుండి ఉపాధి కోసం ముదిగొండ ప్రాంతానికి వలస వచ్చి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో కార్మికుడుగా పనిచేస్తూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలుస్తుంది.

# సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన జోష్నిక

### అభినందనలు తెలిపిన గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు



**కల్లూరు మార్చి 14 (ప్రజా జ్యోతి):** 28 జనవరి 2024న సైనిక్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలను ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మార్చి 14 న విడుదల చేసింది. ఈ పరీక్ష ఫలితాల్లో సీనియర్ అధ్యాపకులు మాథ్స్ (గునుకుల) ఈశ్వరరావు సారథ్యంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థిని కటికి జోష్నిక దేవి 271/300 మార్కులతో,ఆల్ ఇండియా ర్యాంక్ 714 సాధించి సైనిక్ స్కూల్ కోరుకొండ, ఆంధ్ర ప్రదేశ్ నందు అర్హత సాధించింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ఫలితాల్లో అరుదైన ర్యాంకు సాధించటంతో కోచింగ్ సెంటర్ నిర్వాహ కులు,కుటుంబ సభ్యులు,మండలంలోని ప్రముఖులు అభినందనలతో పాటు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన కటిక నరసింహారావు మౌనిక దంపతుల కుమార్తె జోష్నిక దేవి మండలంలోని శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసించడంతో సీటు సాధించిందని తెలిపారు.మండలంలోని ప్రముఖ జర్నలిస్ట్ కాకిత రామారావు మనమరాలు జోష్నిక కి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ నుండి 25 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష రాశారని అందులో 17 మంది అర్హత సాధించారని తెలిపారు. 1:3 నిష్పత్తిలో ఐదుగురుకి సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ధర్మసోత్ గోవర్ధన్ (207),కేలోత్ భవనీత్(198), ఖమ్మంపాటి ప్రణయ్ తేజ(193),కంచర్ల ఫిలిప్ వర్మ (188) ,భూక్య విగ్నేష్ (163)లకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు.గాయత్రి కోచింగ్ సెంటర్ పై నమ్మకంతో పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఉజ్వల భవిష్యత్తుకు పని చేస్తామని తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేత



**కారేపల్లి, మార్చి14, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం పాఠశాలలో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు గురువారం రూప్లా తండా గ్రామానికి చెందిన ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో స్టేషనరీ అందజేశారు. మాణిక్యరం పాఠశాలలో గురువారం ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదువుకునే 9 మంది పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు రూప్లా తండా గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు ఇరిగేషన్ డిఈ భూక్య లాల్ సింగ్, సీఐ భూక్య రవీందర్, ఉపాధ్యాయులు నునావత్ వెంకన్న, భూక్య శ్రీనివాస్ ల ఆర్థిక సహాయంతో విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టేషనరీని కొనుగోలు చేసి రూప్లా తండా గ్రామ పెద్దమనిషి నునావత్ వస్రాం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులు మాట్లాడుతూ తాము చదువుకున్న గ్రామంలోని పాఠశాలకు తమ వంతుగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. భవిష్యత్తులో సైతం రూప్లా తండా గ్రామానికి సంబంధించిన ఉద్యోగస్తులు సామాజిక సేవలో భాగంగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. విద్యార్థులకు స్టేషనరీ అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు బిక్కూ లాల్ హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు.

# ప్రపంచ గతిని మార్చిన మార్క్స్ ఆలోచనలు

### మార్క్స్ సిద్ధాంతాలే ప్రత్యామ్నాయాలు : పోటు ప్రసాద్



**ఖమ్మం14 మార్చి ప్రజాజ్యోతి** ప్రపంచగతిని మార్చ్ ఆలోచనలు మార్చివేశాయని సంక్లిష్ట స్థితిలో మార్క్స్ ఆలోచనలు దారి చూపుతున్నాయని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. శ్రమ దోపిడి పోవాలంటే నవీన సమాజ నిర్మాణం జరగాలన్న మార్క్స్ ఆలోచనల వైపు ప్రపంచం మరలకతప్పదన్నారు. మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ, ఆర్థిక సామాజిక పరిణామాలను 150 ఏళ్ళకు పూర్వమే ఊహించి వాటి పరిష్కారానికి అక్షర రూపమిచ్చిన మార్క్స్ ప్రపంచంలో దోపిడికి గురిఅవుతన్న వర్గం, దోపిడి వర్గాలకుమధ్య నిరంతర ఘర్షణ చోటు చేసుకుంటుందని ఆఘర్షణ నుంచే ప్రజా ఉద్యమాలు ఉద్భవిస్తాయని విశ్లేశించాయని ప్రసాద్ తెలిపారు. తన స్నేహితుడు ఎంగిల్స్తో కలిసి మార్క్స్ రచించిన కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక ప్రపంచంలోఅనేక ప్రజా పోరాటాలకు మార్గదర్శిగా నిలవడంతో పాటు సమాజ పరిణామక్రమాన్ని తెలిపిందన్నారు. 21వ శతాబ్దంలో శాస్త్రీయ పరిజ్ఞానం పెరిగిన తరువాత ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు మార్క్స్ రచించిన దాస్ కాపిటల్ మాత్రమే పరిష్కారం చూపుతుందని ప్రసిద్ధిచెందిన వామపక్ష వ్యతిరేక భావం జాలం కలిగిన మేధావివర్గం దాస్ క్యాపిటల్ చదివి పరిష్కారాలు చూపారన్నారు. ప్రజా స్వామ్యదేశంలో అవినీతి దాని పతనాన్ని సైతం మార్క్స్ ముందే తెలిపారని, భారతదేశంలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలకు మార్క్స్ ప్రతిపాదిత సిద్ధాంతాలే సరైన ప్రత్యామ్నాయాలు చూపగలవని ప్రసాద్ తెలిపారు. పార్టీ నిర్మాణం పోరాటం సైద్ధాంతికత తదితర విషయాలను సైతం మార్క్స్ అత్యుత్తమ సమాచారాన్ని కమ్యూనిస్టు శ్రేణులకు అందించడమే కాక ఆచరణలో చూపిన మహనీయుడున్నారు. ఆయన సిద్ధాంతాన్ని ముందుకు తీసుక పోవడమే కమ్యూనిస్టుల కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్.కె. జానిమియా, శింగునర్సింహారావు, పోటు కళావతి, సి. హెచ్.సతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దొండపాటి రమేష్, పుచ్చకాయల సుధాకర్, తాటినిర్మల, పగిళ్ళ ఏసు, పావులూరి మల్లిఖార్జున్, యానాలి సాంబశివరెడ్డి, గాదె లక్ష్మినారాయణ, నూనె శశిధర్, యోబు, ఎస్.కె.సైదా, బి.రామకోటి, బి.శ్రావణ్, మేకల రవి, అచ్చన శ్రీను తదతరులు పాల్గొన్నారు.

# మండల టీజీపిఏ నూతన కమిటీ అధ్యక్షునిగా గుడేటి బాబురావు



**ఎర్రుపాలెం, మార్చి14, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ జనరల్ గురుకులాల విద్యా కమిటీలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్మించడం జరుగు తుంది. దీనిలో భాగంగా ఎర్రుపాలెం మండల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ మండల అధ్యక్షునిగా గుడేటి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఇనపనూరి రవి కుమార్, మండల కోశాధికారిగా నండ్రు రాజారావు, ఉపాధ్యక్షుడిగా జ్వాలా సురేష్ , ఐ కళ్యాణి, జాయింట్ సెక్రటరీగా సంగెపు అనిల్ కుమార్, వాడపల్లి మౌనిక, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సగుర్తి మోహన్ రావు, అధికార ప్రతినిధిగా సగ్గుర్తి ముత్యాలరావు, సెక్రటరీగా నండ్రు వెంకటరత్నం ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోట లోకేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమండల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణిలో అమ్మ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




**కారేపల్లి, మార్చి 14, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి నందిని విక్రమార్క ఫొటోస్ తో ముద్రించిన క్యాలెండర్ ను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సురేందర్ మనీయర్, ఎస్సీ సెల్ మండల నాయకులు మేదరి టోనీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, సొసైటీ డైరెక్టర్ హీరా లాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధారావత్ వినోద్ నాయక్, హర్ష నాయక్, నవీన్ నాయక్, వినోద్, రాంబాబు, తురక అనిల్, తాళ్ల సన్నీ, సీనియర్ నాయకులు భీముడు, కడియాల సుధాకర్, అర్జున్ రావు, మహిళ నాయకురాలు గుగులోతు నాగవేణి, గూగులోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం

**ఖమ్మం ప్రతినిధి మార్చి,14 ప్రజా జ్యోతి**



ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం (%ూూ=%) శాంతి నగర్ జూనియర్ కాలేజీ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పన, ప్రహరీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహ ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.